## చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తాం

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

నీటిని వృధా చేయొద్దు

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా



2 లో

సూర్య
ప్రజల దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 30 | మార్చి | 2024 | పేజీలు : 8



కడియం ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలి

రాజకీయ చీడపురుగు కడియం

బ్లాక్ మెయిల్ చేసి కడియం పదవులు పొందుతారు

దళిత నాయకులను ఎదగనీయని కుట్రదారు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

# పచ్చి అవకాశవాది కడియం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29 ,మేజర్ న్యూస్: కుట్రాలు,కుతంత్రాలు చేసి అధిష్టానానికి తప్పుడు సమాచారం అందిస్తూ, నీచమైన రాజకీయాలు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి అని, కనీస నైతికత, వయస్సు పై గౌరవం ఉంటే ముందుగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తర్వాత ఏ పార్టీలోనైనా చేరాలని కడియం శ్రీహరికి మాజీ చీఫ్ విప్ హనుమకొండ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం నీతులు చెప్పే శ్రీహరి కనీసం ఈ సారైనా పాటించాలని సూచించారు. ఏ పార్టీలో ఉన్నా, స్వలాభం కోసం, నీ రాజకీయ ఎదుగుదల కోసం పార్టీలో తన కన్నా ముందున్న నాయకులను, కార్యకర్తలను అణచివేసి అహంకార పూరితంగా వ్యవహరించిన కుట్రలు అనేకం ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో టీడీపీలో పని చేసినపుడు ఆ పార్టీ నేత చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసి అనేక పదవులు అనుభవించారని మిగతా 2లో..

## ముగిసిన శ్రీ నాగులమ్మ సుంకు పండగ




6 లో

## గ్రూప్-1 జాబ్స్ ఇప్పిస్తామని కోట్లు వసూలు

### ముఠాలోని ఓ సభ్యుని అరెస్టు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 29 ,మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల్లో గ్రూపు- 1 జాబ్స్ ఇప్పి స్తామని అమాయక ప్రజలను మోసం చేస్తూ అధిక మొత్తంలో డబ్బు వసూలు చేసిన ముఠా లోని ఓ సభ్యుడిని హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఈ ముఠాలోని సభ్యులను గుర్తించటంతో పాటు ఎవరెవరి నుంచి ఎంత డబ్బును నిందితులు వసూలు చేశారు అనేది తెలుసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడి ఇంట్లో రూ.25 లక్షల విలువ చేసే బంగారం నగలు, భూముల డాక్యుమెంట్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మిగతా 2లో..



## చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తాం

### రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం

### నీటిని వృధా చేయొద్దు

### జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా



గణపురం మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని రైతులు అధర్య పడొద్దనిజిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా అన్నారు శుక్రవారం గణప సముద్రం చెరువు ను పరిశీలించారు అనంతరం రైతులు ఐబి అధికారులు మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడారు సాగునీరు తాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు రైతులు పంటలకు చివరి ఆయకట్ట వరకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. మిషన్ భగీరథ నీటితో గణప సముద్రం చెరువు ఎండిపోతుందనే భ్రమను తీసివేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ వెంకటేశ్వర్లు డి ఈ బసవ ప్రసాద్ గౌడ్ ఏ ఈ మహేందర్ సమ్మయ్య రైతులు ఎంపిటిసి మోటాపోతుల శివ శంకర్ గౌడ్ సిరిగినేని బాబురావు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పది లీటర్ల గుడుంబా స్వాధీనం

## మహిళాపై కేసు నమోదు

చిట్యాల, మార్చి 29 మేజర్ న్యూస్: మండలంలోని పాశిగడ్డ తండ గ్రామానికి చెందిన లావుడ్య వనక్క వద్ద 10 లీటర్ల గుడుంబా, 250 ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గ్రామ శివారులో గుడుంబా తయారు చేస్తుందనే సమాచారం మేరకు వెళ్ళగా అక్కడ ఒక డ్రమ్ము లో 250 లీటర్ల బెల్లం పానకం ఒక క్యాన్ లో 10 లీటర్ల గుడుంబా బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా సీజ్ చేసి వనక్క పై కేసు నమోదు చేసినట్లు. ఎస్సై తెలిపారు. ఈ దాడులో హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, సిబ్బంది నవీన్, అస్లామ్ జాని పాల్గొన్నారు.

# పచ్చి అవకాశవాది కడియం



మొదటి పేజీ తరువాయి..

గుర్తుచేశార .ఎదుగుతున్న దళిత నాయకులపై కుట్రలు చేసి, చాడీలు చెప్పిన నీచమైన చరిత్ర అంటూ విమర్శించారు. గత అహంకార పూరిత చర్యలు మరిచి తెలంగాణ కోసం నేనూ, కేటీఆర్, పెద్ది నిస్వార్థంతో పార్టీలోకి ఆహ్వానించామన్నారు. బీఆర్ఎస్ లోకి రాగానే కడియం స్వార్ధానికి విజయరామారావు,రాగమళ్ళ పరమేశ్వర్, దొమ్మాటి సాంబయ్య, పసునూరి దయాకర్, అరూరి రమేష్ లు కడియం చేసిన కుట్రల వల్ల బలైపోయారని వివరించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను రాజయ్యను కాదని ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారన్నారు. నీతి, నిజాయితీ అంటూ బ్లాక్ మెయిల్ చేసి కడియం బిడ్డ కోసం వరంగల్ ఎంపీ టికెట్ సాధించార ని వివరించారు. కడియం మీద, కావ్య అభ్యర్థిత్వం పై అనేక మంది ఉద్యమకారులు, దళిత సంఘాలు వ్యతిరేకించినా వారిని ఒప్పించే ప్రయత్నం చేశారన్నారు. కానీ, రాత్రికి రాత్రే కాంగ్రెస్ పార్టీతో ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసుకుని ఓ లేఖను విడుదల చేయడం సిగ్గుచేటు అన్నారు.

### పదవులన్నీ అనుభవించిన కడియం : పెద్ది

పార్టీలోకి వచ్చిన కొద్ది కాలానికే ఎన్ని పదవులు ఉంటే అన్నింటిని అనుభవించిన చరిత్ర కడియం శ్రీహరిదంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. పార్టీ అన్ని పదవులు అనుభవించి అధికారం కోల్పోగానే ద్రోహం చేసే చరిత్ర కడియం శ్రీహరిదంటూ విమర్శించారు. ఇప్పటి నుంచి శ్రీహరి రాజకీయ విలువలు, నిజాయితీ అంటూ నీతులు చెప్పడం మానుకోవాలని సూచించారు.

ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎమ్మెల్యేగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకాలమంతా టీడీపీలో ఉండి తర్వాత టీఆర్ఎస్లో చేరినా నీకు ఎంపీ పదవి, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ, నీ కోసం వరంగల్ ఎంపీ ఇచ్చారని వివరించారు. తర్వాత ఖాళీగా ఉంటున్నావంటే మరోసారి ఎమ్మెల్సీ ఇచ్చారని చెప్పారు. ఎమ్మెల్సీగా ఉంటూ స్టేషన్ ఘన్ పూర్ లో రాజకీయం చేస్తే అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారన్నారు. తాజాగా కడియం బిడ్డకు ఎంపీ టికెట్ సైతం ఇచ్చారని చెప్పారు. ఇన్ని పదవులు అనుభవించేందుకు ఎందరో దళిత, ఉద్యమ నాయకులు త్యాగాలు చేశారనే అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు రాత్రికి రాత్రి కాంగ్రెస్ లో చేరేందుకు ప్యాకేజీకి సిద్ధమయ్యావని అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉంటూ నీతులు చెప్పడం నీకు రివాజుగా మారిందన్నారు. కడియం లాంటి వ్యక్తుల నుంచి కాంగ్రెస్ పార్టీ వాళ్లు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.. రేపటి నుంచి కాంగ్రెస్ లో కూడా ఎవరిని కలువనియ్యరని గుర్తుచేశారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చే వారి పట్ల కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

### దళిత ద్రోహి : కడియం

జడ్పీ చైర్ పర్సన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కు షాక్ అని అంటున్నారు కానీ,అది కాంగ్రెస్ కే షాక్ అని అన్నారు. ఎందుకంటే ఏ ఎమ్మెల్యేను ఓర్వ కుండా, దళితులను ఎదుగనియకుండా చేశారని అన్నారు. కడియం శ్రీహరి దళిత ద్రోహి అని అన్నారు. ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కూడా ఏ ఒక్క దళితున్ని కూడా ఎదగకుండా చేస్తారని అన్నారు.కుట్రలు,కుతంత్రాలు చేసి దళిత నాయకులను బలహీన పరుస్తారని విమర్శించారు.దీనివల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టమే కాని, లాభం కాదని అభివర్ణించారు. మీడియా సమావేశంలో జడ్పీ చైర్మెన్ సుధీర్కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్ లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి,సుదందర్ రాజు యాదవ్, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మైనారిటి నేత నయీమొద్దీన్ అధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద కడియం దిష్టి బొమ్మ దహనం చేశారు.

# గ్రూప్-1 జాబ్స్ ఇప్పిస్తామని కోట్లు వసూలు

మొదటి పేజీ తరువాయి..

మధ్యాహ్నం సుబేదారి పోలీస్ స్టేషన్ లో హనుమకొండ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలుగు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన చీటింగ్ ముఠా దందాను వెల్లడించారు. వరంగల్ పిన్నవారి వీధికి చెందిన కొత్త వీరేశం ప్రస్తుతం సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లిలో గల అశ్వినికాలనీలో ఉంటున్నాడు. ప్రభుత్వ ఉన్నతాధికారుల వద్ద పైరవీలు చేస్తున్న ఆయన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. తన ఒక్కడి వల్ల అనుకున్నది సాధ్యం కాదని తన



కొడుకు గోపీనాథ్, మిత్రుడైన గూడూరు పవన్ కుమార్, పవన్ కుమార్ భార్య గూడూరు వెంకట పద్మజతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరికి తెలిసిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కొందరు రాజకీయ ప్రముఖులు, పోలీస్ అధికారులతో తమకు పరిచయం ఉన్నట్లు ప్రజలకు చెప్పుకున్నారు. ముఠాలోని సభ్యుల్లో ఒకరైన గూడూరు పవన్ కుమార్ మామ బొమ్మన రఘునందన్ రావు ప్రతిమ హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తున్నాడు. పవన్ కుమార్ డాక్టర్ బోయినపల్లి రవీందర్ రావును వీరేశంకు పరిచయం చేశాడు. బోయినపల్లి రవీందర్రావుకు ప్రతిమ మెడికల్ కళాశాల యజమాని శ్రీనివాసరావుతో బంధుత్వం, సాన్నిహిత్యం ఉంది. శ్రీనివాసరావు గత ప్రభుత్వంలో పోలీస్ అధికారులకు అత్యంత సన్నిహితుడని, అతనితో ఏమైనా పనులు చేయించుకోవచ్చని రవీందర్ రావును పరిచయం చేశాడు.

### - రూ.4.50 కోట్ల వసూళ్లు

ప్రభుత్వ శాఖల్లో మాకు తెలిసిన ఉన్నతాధికారులు ఉన్నారని ముఠా సభ్యులు ప్రచారం చేసుకున్నారు. దీంతో ఎవరినైనా నమ్మించి మోసం చేసి డబ్బులను సంపాదించవచ్చని అనుకున్నారు. చాలా డబ్బు ఉన్న వారిని పరిచయం చేసుకొని మోసం చేయాలనే ఉద్దేశంతో వాళ్లకు ప్రభుత్వ శాఖల్లో ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి నమ్మించారు. పవన్ కుమార్ కు బంధువైన ఉటుకూరు శ్రీనివాసరావు అడ్వకేట్ లీగల్ గా తమకు సహకరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పార్టీలతో మంచి సంబంధాలు కలిగిన బుచ్చిబాబు బుచ్చయ్య ఉద్యోగాలు ఇప్పించడంలో సహకరిస్తున్నారని తెలిపారు. ఇలా కొందరి వద్ద రూ .4.50 కోట్ల డబ్బు వసూలు చేశారు. ఇవాళ హనుమకొండ ఆదాలత్ జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన కొత్త వీరేశంను అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసులు విచారణ జరపగా ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వీరేశం ఇంట్లో పోలీసులు రూ.25 లక్షల నగలు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా పోలీస్ శాఖలో అదనపు ఎస్పీగా పని చేసి చనిపోయిన భాస్కరరావు భార్య శ్రీదేవి నుంచి కొడుకుకు ఏపీపీఎస్సీ ద్వారా గ్రూప్ -1 ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.2.50 కోట్ల డబ్బు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### పరారీలో 8 మంది

ఇలా పలువురు వద్ద రూ. కోట్ల డబ్బు వసూలు చేసిన ముఠాలోని వీరేశంను అరెస్టు చేయగా ఎనిమిది మంది పరార్ లో ఉన్నట్లు ఏసీపీ దేవేందర్ రెడ్డి చెప్పారు. ఈ ఎనిమిది మందిలో పవన్ కుమార్, పద్మజ, కొత్త గోపీనాథ్, ఉట్కూరు శ్రీనివాసరావు, బుచ్చిబాబు, బోయినపల్లి రవీందర్రావు, కొత్త అరుంధతి, కొత్త పూజిత ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ముఠాలోని గూడూరు పవన్ కుమార్, పద్మజ హైదరాబాద్ నాగోల్ లోని రాక్ టౌన్ కాలనీ, కొత్త గోపీనాథ్ వరంగల్ పిన్నవారి వీధి, ఉటుకూరు శ్రీనివాసరావు ఖమ్మం, బుచ్చిబాబు ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం, బోయినపల్లి రవీందర్రావు వరంగల్ జిల్లా నర్సంపేట, కొత్త అరుంధతి, పూజిత వరంగల్ పిన్నవారివీధికి చెందినవారని ఏసీపీ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి ఆదరించండి

## డోర్నకల్ మండల కార్యకర్తలతో సమావేశమైన మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్



డోర్నకల్ మార్చ్ 29: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మార్గమధ్యలో గొల్లచర్ల గ్రామ శివారు కస్నాతండా లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు నాయక్ ఇంట్లో కస్నా తండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో,కార్యకర్తలతో సమావేశమైన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మరియు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అములు చేసే హామీలను వివరించాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ వారి తనయుడు రాహుల్ గాంధీని ప్రధాని చెయ్యాలని తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.తమ తండాకు విచ్చేసిన అభ్యర్థి బలరాం నాయక్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



జగదీష్ నాయక్,రాజ్ పుత్ నాయక్,పకీర నాయక్,శంకర్ దేవ్ సింగ్,శ్రీను,తేజ్య తదితరులు ఉన్నారు.



## లిటిల్ ఎంజిల్ పాటశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

భూపాలపల్లి టౌన్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలోని మంజునగర్లిటిల్ ఎంజిల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడు కలు గురువారంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ చలకంటి వరప్రసాద్ మాట్లాడుతూ మంజూ నగర్ పరిసర ప్రాంతాలలో గుర్తింపు పొందిన పాఠశాలగా లిటిల్ ఏంజిల్ స్కూల్ మాత్రమే నిలిచిందని ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎడ్యుకేషన్ తో పాటు బెస్ట్ కల్చర్ అక్టివిటిస్, కరాటే వంటి శిక్షణ తరగతులను కూడా నిర్వహిస్తున్నారని గత ఫిబ్రవరి నెలలో జిల్లాస్థాయి కరాటే కాంపిటీషన్స్ లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొని 25 బహుమతులను గెలుపొందారని ఆయన అన్నారు విద్యార్థుల పై చదువు భారం పడకూడదని ప్రతి శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను విహార యాత్రలకు, ఫీల్ ట్రిప్స్ వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం పాఠశాల అదినేత సతీష్ , మహర్షి విద్యాలయం అధినేత అశోక్ చక్రపాణి టైక్వాండో కోచ్ దిలీప్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### కౌన్సిలింగ్ ఇచ్చిన సి.ఐ. క్రాంతికుమార్



ఆత్మకూర్ మార్చి 29, (సూర్య న్యూస్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆత్మకూరు మండలంలోని రౌడీ షీటర్లను ఆత్మకూరు సిఐ క్రాంతి కుమార్ శుక్రవారం పోలీస్ స్టేషన్ కు రప్పించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిది లో గల రౌడీషీటర్లకు సత్ప్రవర్తన తో ఉండాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని ఎటువంటి నేరాలకు పాల్పడకూడదని ఎవరైనా నేరాలకు పాల్పడిన ఉపేక్షించబోమ ని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మోడల్ కోడ్ అమల్లో ఉన్నందున కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్‌పై అసత్య ఆరోపణలు తగవు

### బత్తుల శ్రీనివాస్ యాదవ్



డోర్నకల్ మార్చ్ 29: మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి అని,సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కాంగ్రెస్ పాటుపడుతోందని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ పాలనలో బూత్ స్థాయి కార్యకర్త కు కూడా పనులు ఇవ్వటం జరిగిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ప్రజల కోసం అహర్నిషలు పని చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే పై తప్పుడు కథనాలు రాయించడం సరికాదని, అక్రమా లకు అడ్డుకట్ట వేస్తున్నారన్న అక్కసుతో ఇలా రాయిస్తున్నారని ఎమ్మెల్యేపై వచ్చిన కథనాన్ని బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ఈరోజు ముల్కలపల్లి గ్రామంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పై వచ్చిన తప్పుడు కథనాన్ని ఖండించారు.కాంగ్రెస్ గెలిచిన నాటి నుంచే ప్రజా పాలనపై దృష్టి సారించిందని,గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు వేయిస్తూ అభివృద్ధికి పాటుపడుతోందన్నారు.అదే విధంగా పార్టీలోని అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసి వారిని నిలువరిస్తున్న క్రమంలో ఆయనపై కొందరు కావాలని తప్పుడు వార్తలు రాయిస్తున్నారని మండి పడ్డారు.ప్రజా పాలనలో భాగంగా రాత్రింబవళ్లు ఆయన ప్రతి మండలం సందర్శిస్తూ అధికారులతో రివ్యూలు నిర్వహిస్తున్నారన్నారు.నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా ప్రతినిధిపై అవాస్తవాలు,సత్యదూరమైన ఆరోపణలు చేయటం హేయనీయమని,ఆయన పరువుకు భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పాలనపై అసత్య ఆరోపణలు చేస్తూ కథనం వ్రాసిన వారిపై,వ్రాయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బత్తుల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.



## రాజ్యాంగ రక్షణయాత్రను విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షులు కారం ప్రశాంత్

నెల్లికుదురు మార్చి 29మేజర్ న్యూస్(సూర్య): రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు రాజ్యాంగ రక్షణ యాత్రను ప్రతి ఒక్కరువిజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ వ్యాప్తంగారాజ్యాంగ రక్షణ యాత్రను జాతీయ మాల మహానాడు రాష్ట్రఅధ్యక్షులు పిల్లి సుధాకర్ఆదేశానుసారంమండల అధ్యక్షులు కారం ప్రశాంత్ రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి సైన్యంయువసేనల వ్యవస్థాపకఅధ్యక్షులు గార ఉపేందర్ హాజరై మాట్లాడుతూ భవిష్యత్తులోరాజ్యాంగాన్ని కాపాడుకోవడానికిరాజ్యాంగ రక్షణ యాత్రలో అధిక సంఖ్యలోబహుజనులు,అంబేద్కర్ వాదులు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొనిభారత రాజ్యాంగ రక్షణ యాత్రనువిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అద్దంకి సైన్యంయువసేన మండల అధ్యక్షులుబాణాల సంజీవ,గ్రామ అధ్యక్షులు బూర్గులరజిని కుమార్, బోటిమంచి యాకయ్య, కారం రవి,బాణాల వీరన్న,గారఅనిల్,వరుణ్,జాతీయ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధివరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



నర్సింహుల పేట మార్చి 30 సూర్య మేజర్ న్యూస్. నూతన వధివరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. శుక్రవారం మండలంలోని పకీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నేతావత్ రెడ్యా బీబిలిల కుమారుడు హరికృష్ణ శిరీషల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధీవులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గుగులోతు రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్ధమైన అడవి..!!

### తునికాకు కోసం అడవి కాల్చివేత


### దట్టమైన మంటలతో పంట చేనులు దగ్ధం

### తునికాకు అత్యాశతో రైతులకు తీవ్ర నష్టం



బయ్యారం మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబా బాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలోని సాంబ తండా పరిధిలో గల అడవిని కాల్చివేసిన సంఘటన బయ్యారం అడవిలో చోటుచేసుకుంది. రాబోయే రోజుల్లో తునికాకు తగిన గిరాకీ ఉంటుందని,ముందుగానే కొంతమంది రైతలు దురాశతో అడవిని దగ్ధం చేశారు. ఈ మంటల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతా లకు పూర్తిగా వ్యాపించడంతో పక్కనే ఉన్న పంట చెలకు మొక్కజొొ న్న చేలకు తాకడంతో రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపో యాయి. ఆరుగాలం శ్రమించి అరకేడ్లను కట్టుకొని పండించిన పంట ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వారి స్వలాభం కోసం చేసిన పనులకు తమ పంటలు నష్టపోయామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యలకు ఎవరైతే పాల్పడ్డారో వారిని గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని పంట నష్టపోయిన రైతులను డిమాండ్ చేశారు...

## బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి



వేలేరు మార్చి 29 సూర్య న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదం హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది.ఎస్ఐ హరిత స్థానికులు తెలిపిన వివరణ ప్రకారం.. జానకిపురం గ్రామానికి చెందిన తొట్టె కుమార్ (37)ధర్మసాగర్ మండలం వ్యవసాయ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. సోమవారం సాయంత్రం సమయంలో కుమార్ తన వ్యక్తిగత పని మీద తన హోండా షైన్ ఆ. నెం. ఖీఖి 03 ఉఖి 6535 నంబరు గల బ్రై మల్లికుదుర్ల గ్రామానికి వెళ్ళాడు, తన పని ముగించుకుని, తిరిగి మల్లికుదుర్ల నుండి జానకీపురం వచ్చే క్రమంలో మల్లికుదుర్ల గ్రామ శివారులోని ఓ వ్యవసాయ భూమి వద్ద మార్గమధ్యంలో సుమారు రాత్రి 9 గంటల సమయంలో పెట్రోల్ పంపు వద్దకు చేరుకునే సమయం లో 2 బైక్ లు రోడ్డుపై నిర్లక్ష్యంగా పార్కింగ్ చేయడంతో పాటు ఎలాంటి సూచనలు, జాగ్రత్తలు తీసుకోకుండానే పార్కింగ్ లైట్లు, ఇండికేషన్ సిగ్నల్లు కూడా తీసుకోకపోవడంతో చీకటిరాత్రి సమయం లో రోడ్డుపై రెండు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసిన విషయాన్ని కుమార్ గమనించకపోవడంతో ఆ ఇద్దరి వద్దకు దూసుకెళ్లాడు. రెండు వాహనాలను తప్పించబోయి కుమార్ ఎగిరి రోడ్డుపై పడటం తో కి కుమార్ తలపై తీవ్ర రక్తస్రావం జరిగింది. ఆ సమయంలో పొన్నం సాంబరాజు తండ్రి లింగయ్య సంఘటన జరిగినప్పుడు అదే విషయాన్ని వారికి తెలియజేశారు. వెంటనే అక్కడికి చేరుకుని మృతి భార్య సంఘటన స్థలానికి చేరుకొని రక్తస్రావడంతో ఉన్న తన భర్తని 108 అంబులెన్సో చికిత్స నిమిత్తం హన్మకొండ ఏకశిల ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి భర్త పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం యశోద ఆసుపత్రికి తరలించారు. , చికిత్స పొందుతు శుక్రవారం మరణించాడు.మృతిడికి ఒక పాప బాబు ఉన్నారు. వాహనాలు రోడ్ మీద నిలిపిన యాట గణేష్ కావటి కిట్టు ద్విచక్ర వాహనాలను రహదారిపై నిర్లక్ష్యంగా నిలిపిన వారిపై వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసారు.స్థానిక ఎస్సై హరిత నిర్లక్ష్యంగా బైకులు పార్క్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### తిమ్మరాయిని పహాడ్ లో శిలువను మోసిన క్రిస్టియన్లు

### ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఫాదర్లు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. భస్మ బుధవారం నుండి 41 రోజులపాటు ఉపవాసం ఉండి శుభ శుక్రవారం రోజున శిలువ ధ్యానం అనంతరం ఉపవాసమును నిమ్మరసంతో విరమిస్తారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనలో భక్తుల నుద్దేశించి తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, చెన్నారావుపేట సిఎస్ఐ చర్చి రేవ సహోదర్ లు మాట్లాడారు. ఏసు క్రీస్తు సిలువలో మానవాళి రక్షణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశాడన్నారు. ఆయన చిందించిన రక్తం ద్వారానే మానవాళికి పాపం నుండి విముక్తి లభించిందన్నారు. తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో క్రిస్టియన్లు శిలువను మోస్తూ గ్రామంలోని వీధుల గుండా తిరిగారు. అనంతరం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో గ్రామాలలో గుడ్ ఫ్రైడే పండుగ సందడి వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రదీప్ కుమార్, రెడ్డిమాసి కిషోర్, ఏటుకూరి బాల జోజి, ఏటుకూరి జయరాజు, పూదోట శౌరి రాజు, కన్నెదారి



అనిల్ కుమార్, పుట్టి భాస్కర్, మద్దినేని జాన్ కిష్టఫర్, ఆకుల అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి, శంకేసి రంజిత్ కుమార్, గట్ల రవీందర్, బండారి బిక్షపతి, మర్రి రమేష్, సాంబయ్య, కందిక పృధ్వీ రాజ్, సునీల్, శౌరి అసంతీన, స్వరూప రాణి, అంజలి, సుభాషిని, తదితరులు పాల్గొన్నారు.





# హుస్సేన్ నాయక్‌ను సన్మానించిన తొర్రూర్ బిజెపి శాఖ



### పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల. శ్రీమాన్

### తొర్రూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు మల్లె .కుమార్ కుమార్

తొర్రూర్ మార్చ్ 29.మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులుగా హుస్సేన్ నాయక్ ను భారత ప్రభుత్వం ఇటీవలే నియమించినారు. జాతీయ సభ్యులుగా నియమించిన తర్వాత మొదటిసారిగా నందన గార్డెన్స్ లో ఈరోజు ఘన సన్మాన కార్యక్రమానికి మహబూబాబాద్ వెళుతున్న క్రమంలో. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల. శ్రీమాన్ ,తొర్రూర్ పట్టణ భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు ,పల్లె .కుమార్, ఆధ్వర్యంలో తొర్రూర్ గెస్ట్ హౌస్ ముందర హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించినారు. సన్మానించిన తర్వాత హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై సమిష్టిగా కృషిచేసి ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులను కోరారు. కార్యక్రమంలో తొర్రూర్ మండల శాఖతోపాటు పెదవులందర మండల నాయకులు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు. రాము, పెదవంగర మండల అధ్యక్షులు బొమ్మర బోయిన సుధాకర్, తొర్రూర్ బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శి , పైండ్ల.రాజేష్, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి .యాకయ్య, ఎస్టీ. మోర్చా, జిల్లా ప్రధాన కార్యదర్శి ,రాయపురం .రాజ్ కుమార్, అర్బన్ మండల ఉపాధ్యక్షులు గట్టు .భరత్, విజయ్ కుమార్, కార్యదర్శి జలగం .రవి, ,గంధం .రాజు, యువమోర్చా తొర్రూర్ అర్బన్. అధ్యక్షుడు .కాగు .నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల. నవీన్ ,సోషల్ మీడియా కన్వీనర్లు శివ భాస్కరాచారి, బూత్ కమిటీ అధ్యక్షులు. శ్రీనాథ్ శ్రీనివాసాచారి ,నడిగడ్డ. సందీప్ , ధరావత్. సురేష్,, ధరావత్..నగేష్ నాయక్, తొర్రూర్ రూరల్ మండల ఉపాధ్యక్షులు. విష్ణువర్ధన్చారి, ఓ.బి.సి. మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గట్టు .రాంబాబు ,మరియు గండి .రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

### మానవాళి పాప క్షమాపణ కొరకే యేసుక్రీస్తు సిలువ యజ్ఞం

### జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు పిల్లి కుమారస్వామి



కేసముద్రం, మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ లోని అగాపే ఫుల్ గాస్పల్ చర్చిలో శుక్రవార గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షు లు పాస్టర్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు మానవాళి రక్షణ కొరకు సిలువపై తన విలువైన రక్తమును చిందించి చనిపోయిన రోజునే ప్రపంచమంతా గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటున్నారని తెలిపారు. యేసు రక్తము ప్రతీ పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును అని అన్నారు. లోక పాపములను యేసుక్రీస్తు సిలువపై మోసినా డని, ఎవరైతే ఆయన చేసిన యజ్ఞము పై విశ్వాసం నిలుపుతారో వారి పాపములనుండి విడిపిస్తాడని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులందరూ ప్రార్థనలు చేసి, కీర్తనలు ఆలపించి, సిలువ మీద ఏసు ప్రభువు పలికిన మాటలను ధ్యానం చేశారు.ఏసుక్రీస్తు వారు మానవాళిపై చూపిన ప్రేమ త్యాగము అందరూ గ్రహించి సాటి మనుషుల ను కూడా అలాగే ప్రేమతో చూడాలని పిల్లి కుమారస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో డోలి రాములు ,సరిత ,చేతి సతీష్, సంతోష్, పూస అంజయ్య,పూస వెంకటేశ్వర్లు,పిల్లి వేణు ,కర్ర నరసింహ రెడ్డి ,పూస యాకాంబ్రం, , వరిపెల్లి దయాకర్, ప్రశాంత్,పవన్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ప్రపంచానికి శాంతి దూతగా నిలిచారు

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

మహబూబాబాద్,టౌన్,మార్చి 29, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని శనిగాపురంలో ఉన్నటువంటి ఏసుక్రీస్తు మందిరంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని ఏసుక్రీస్తు చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ పాల్గొని ఆయన





మాట్లాడుతూ ప్రజలతో యేసు క్రీస్తు యొక్క జీవిత త్యాగాలను వారికి వివరిస్తూ అందరూ మంచి మార్గంలో నడవాలని సూచించారు పశువుల కాపరిగా ఉన్నట్టి ఏసుక్రీస్తు ఒకనాటికి ప్రపంచానికి శాంతి దూతగా నిలిచారని ఆయన జీవిత సేవలు మరువలేని అని కొనియాడారు. ఏసుక్రీస్తు మహా త్యాగానికి గుర్తుగా గుడ్ ఫ్రైడే ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇస్తూ జీసస్ చేసిన త్యాగానికి గుర్తుగా జరుపుకునేది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మండల ముస్లిం కుల సంఘం చేయూత



### రూ.7500 నగదు, 50 కిలోల బియ్యం అందజేత

కేసముద్రం, మార్చి 29,మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని బ్రహ్మంగారి తండా కాలనీలో నివాసం ఉంటున్న ఆటో డ్రైవర్ మహ్మద్ ఆజం ఖాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు .శుక్రవారం కేసముద్రం మండల ముస్లిం కుల సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ.7500 నగదు, 50 కిలోల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం కుల సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ... కేసముద్రం మండలంలో ముస్లింల సమస్యలపై స్పందించి పరిష్కారం చేయడానికి మండల ముస్లిం కుల సంఘం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ముస్లిం కులంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా కమిటీ తరఫున మా వంతు సహాయంగా ఆదుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యయు తంగా, అన్ని గ్రామాల ముస్లింల ఆధ్వర్యంలో కేసముద్రం మండల ముస్లిం కమిటీని ఎన్నుకున్నామని, ఈ ఎన్నికకు సంబంధించి వీడియోలు, ఫోటోలు, డాక్యుమెంట్లు అన్ని ఉన్నాయని, కావలసిన వారికి అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కొంత మంది వ్యక్తులు తమ స్వార్థం కోసం, పదవీ కాంక్ష కోసం, మండల కమిటీని విమర్శిస్తున్నారని,వారు పునరాలోచన చేసుకుని మండల ముస్లిం కమిటీకి సహకరించాలని సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హఫీజ్, షేక్ నయీం, షేక్ అక్బర్, షేక్ మైబు సుభాని, షేక్ బాషుమియ, మహమ్మద్ యాకూబ్ పాషా, షేక్ సర్వర్, షేక్ సలీం, మహమ్మద్ గఫార్,మహ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ జావిద్, మహమ్మద్ రఫీ, మహ్మద్ అషీద్ పాల్గొన్నారు.



# అధిక దిగుబడికి హైబ్రీడ్- అన్నపూర్ణ ( పాన్ ) సీడ్స్

### యండి అంశుమాన్ మరోడియా

మంగపేట, మార్చి 29, సూర్య(మేజర్ న్యూస్):అధిక దిగుబడికి హైబ్రిడ్ అన్నపూర్ణ(పాన్)సీడ్స్ అని ఆ కంపెనీ యం డి అంశుమాన్ మరోడియా అన్నారు. శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో అన్నపూర్ణ ( పాన్ ) సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపినీ రైతుల సదస్సు నిర్వహించగా అంశుమాన్ మరోడియా హాజరై మాట్లడుతూ... అన్నపూర్ణ (పాన్) సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపినీ బెంగాల్ కి చెందిన 48 సంవత్సరాల అనుభవం గల ఇండియా కంపినీ అని అన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలనలో భాగంగా కోమటిపల్లి గ్రామంలో విజిట్ చేయగా మిగతా హైబ్రిడ్ కంపినీల కంటే మెరుగైన పంట వస్తుందని రైతులు తెలిపారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం లో రైతులు ఈ పంట సాగు చెస్తున్నారని అన్నారు. ఈ ఏడాది ములుగు జిల్లాలో మెట్టమెదటి సారిగా సాగు చేస్తున్నామని తెలిపారు. క్రార్యక్రమంలో అన్నపూర్ణ (పాన్) సీడ్స్ యండి అంశుమాన్ మరోడియా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార శెట్టి, జనరల్ మేనేజర్ సియం చంద్రశేఖర్, రివిజనల్ మేనేజర్ సుదాకర్ రెడ్డి, ఆర్గనైజర్లు రైతులు కడారి శ్రీనివాస్ , ఉడుగుల రాములు, ఎస్ కె అక్బర్ పాషా, సోదారి రామయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

# దోస్తు కుటుంబానికి ఆసరా

### 50వేల ఎఫ్డీ చేసిన టెన్త్ బ్యాచ్

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 29 (మేజర్ న్యూస్): గుండెపోటుతో చనిపోయిన మిత్రుని కుటుంబానికి పదవతరగతి విద్యార్థులు ఆసరగా నిలిచారు. ములుగుకు చెందిన బండారు రమేష్ జనవరి 22న గుండెపోటుతో మృతిచెందగా 1992 పదవతరగతి బ్యాచ్ స్నేహితులు రమేష్ కుటుంబాన్ని పరామర్శించి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. రమేష్ భార్య శ్రీసుమ, కూతురు వేద పేరున ములుగు పోస్ట్ కార్యాలయంలో జాయింట్ ఖాతాలో ఎఫ్డీ తీశారు. స్నేహితులంతా కలిసి పోగుచేసుకున్న నగదును కిసాన్ వికాస పత్ర యోజన పథకంలో భాగంగా పోస్ట్ కార్యాలయంలో రూ.50లు ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. అందుకు సంబంధించిన బాండ్ పత్రాలను శుక్రవారం రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తామున్నామి మర్చిపోవద్దని కోరారు. కాగా, తమ కూతురు పేరున ఎఫ్డీ అందించినందుకు శ్రీసుమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడు రమేష్ స్నేహితులు గండ్రకోట కుమార్, కొత్తపల్లి పోషన్న, ఆరె విజేందర్, పైడిమల్ల గంగాధర్, భాస్కర్, సామల శివరాజ్, చింతనిప్పుల రవి, సూర



లాల్ కృష్ణ, సముద్రాల వెంకటేశ్వర్లు, కె.రాజమనోహర్ రెడ్డి, ఎండీ.సలీం, నల్లెల వేణు, సిరంగి సతీష్, వెల్దండి సదానందం, వై.మహేందర్, సానికొమ్ము శ్రీధర్ రెడ్డి, సర్వర్ మహమూద్, శ్రీనివాస్, మార్క భాస్కర్, కమలాకర్, మిజె బా, కలీం, గాదె వేణు, గోవింద రాజేందర్, అమ్మ కుమార్, గైమల్లయ్య, ఏ.రవీందర్, రాగుల రఘోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న మరిపెడ ప్రెస్ క్లబ్ ఎన్నిక

### మరిపెడ అడ్ హక్ కమిటీ



మరిపెడ,మార్చి 29,మేజర్ న్యూస్(సూర్య):ఏప్రిల్ 3వ తేదీన మరిపెడ మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక నిర్వహించనున్నట్లు మరిపెడ అడ్ హక్ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలో నిర్వహించిన సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో అర్హత కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని జర్నలిస్టులు కమిటీ ఏర్పాటుకు కమిటీ బైలా రూపొందించారు.ఇందులో భాగంగా ఇప్పటికే అడ్ హక్ కమిటీ నియమించినట్లు తెలిపారు.కమిటీ బైలా ప్రకారం ఏప్రిల్ 1తేదీ వరకు సభ్యత్వాలు పూర్తి కావాలని ,సాయంత్రం ఓటర్ లిస్ట్ రిలీజ్ ఉంటుందని ఏప్రిల్ 3వ తేదీన నామినేషన్ అనంతరం కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు. కమిటీలో భాగస్వామ్యం కావాలనుకున్న ప్రతి జర్నలిస్టు ఏప్రిల్ మూడవ తేదీన నిర్వహించనున్న మరిపెడ మండలం ప్రెస్ క్లబ్ ఏర్పాటు సమావేశానికి హాజరుకావలని అడ్ హక్ కమిటీ సూచించారు. ఈ సమావేశంలో మరిపెడ జర్నలిస్టు రియాజ్ పాషా, వీరాంజి, లచ్చయ్య, వేణు, రాజేష్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా తడుక కుమార్ గౌడ్



చిట్యాల, మార్చి 29 మేజర్ న్యూస్: మండ లంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన తడుక కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గా నియమితులయ్యారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షులు ఐత ప్రకాష్ రెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సంద ర్భంగా తడుక కుమార్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,డీ టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ముల శంకర్ గౌడ్ లకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

### కంట మహేశ్వర స్వామికి జలాభిషేకాలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కంట మహేశ్వర స్వామికి గౌడ కులస్తులు శుక్రవారం జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కంట మహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా జలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కంట మహేశ్వర స్వామి నూతన ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టారు. నేడు శనివారం కంట మహేశ్వర స్వామికి బోనాలను సమర్పించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ నాగులమ్మ సుంకు పండగ

**-భారీగా హాజరైన భక్తులు**

**-అమ్మవారి ఊరేగింపుతో ముగిసిన జాతర**

**-మొక్కలు సమర్పించుకున్న మంత్రి తనయుడు సూర్య**

మంగపేట, మార్చి 29, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ నాలుగు రోజుల పాటు ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయింత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని లక్ష్మీనర్సాపూర్, రాజుపేట, వాగొడ్డుగూడెం గ్రామాలలో నిర్వహించారు. ముందు రోజు గోదావరి పుణ్యస్నానాలు అనంతరం రాత్రి 11.45 నిమిషాలకు అమ్మవారి ఏల్పుల జెండాలను ఆలయ ప్రాంగణంలో వడ్లు పోసి ప్రతిష్టించారు. శుక్రవారం తెల్లవారు జాము 2.15 నిమిషాలకు అమ్మవారి యొక్క డాలు గుడ్డ చరిత్ర ను కోయ పండితుడు నాగుల శ్రీరాములు 2 గంటల పాటు





వివరించారు. ఈ వేడుకలో పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య హాజరై అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. సుంకు పండగ లో సాంప్రదాయక ఆదివాసీ థింసా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా, పూజారులు , వడ్డెలు బాడిశ నాగరమేష్, మడకం లక్ష్మయ్య, సోడి సత్యం , మూయబోయిన శివ, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కోర్స శ్రీకాంత్, చాలం భవానీ, కట్టం సమ్మక్క, తుర్స చిన్నాబ్బాయి, సోడి శ్రీను, ఇర్ప రామకృష్ణ, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపరావు, ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి, మడకం రాజేశ్వర్ రావు, కోర్స ముసలయ్య, కారం సాంబయ్య, మడకం రమేష్, కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు, టీ.డబ్ల్యు.జే.ఎఫ్.

# యూనియన్ బలోపేతానికి కృషి చేస్తా

**టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**కొమ్మనబోయిన. యాకయ్య**

తొర్రూరు మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య): వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన టి .డబ్ల్యు .జె .ఎఫ్. జిల్లా ద్వితీయ మహాసభలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, బండి విజయ్, కోశాధికారి ఆర్ వెంకటేష్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ల సమక్షంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా జిల్లాలోని పలువురు వర్కింగ్ జర్నలిస్టుల సమక్షంలో కొమ్మనబోయిన యాకయ్యకు నియామక పత్రాన్ని అందజేసినట్లు యాకయ్య శుక్రవారం స్థానిక తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల 2021లో జరగాల్సిన మహాసభ లేటుగా జరగడం వల్ల జిల్లాలో సంఘం కాస్త వెనుకబడి ఉండడం మాట నిజం రానున్న రోజుల్లో తెలంగాణ వర్కింగ్



జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయడమే కాకుండా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. నన్ను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, రాష్ట్ర కేంద్రం నుంచి వచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోశాధికారి కార్యదర్శి లకు, జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ.. వర్కింగ్ జర్నలిస్టులకు వృత్తిపరంగా ఎలాంటి సమస్య ఎదురైనా నాకు తెలియజేస్తే ముందుండి సమస్య పరిష్కారానికి నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య): వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల. యశస్విని రెడ్డి సూచించారు. శుక్ర వారం పట్టణంలోని మంచినీటి బావిని సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. .నీటి సరఫరా తీరు తెన్నులను చైర్మన్ మంగళపల్లి . రామచంద్రయ్య, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో సురక్షిత తాగు నీటి సరఫరా చేయాలన్నారు. ఇంట్రా టౌను లీకేజీలు అరికట్టాలని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీ.ఎఫ్. నిధులు నుంచి ఖర్చు చేయాలని చెప్పారు. తాగు నీటి సమస్యపై ఎవరు ఫోన్ చేసినా పరిష్కరించాలని తెలిపారు. తాగు నీటి ఎద్దడి లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎక్కడా మమంచినీటి సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్. జినుగు. సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు .సుంచు. సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ.



రాజశేఖర్, కౌన్సిలర్లు శ్రీనివాసరావు, కొలుపుల .శంకర్, ,నాయకులు జలకం .శ్రీనివాస్,, దొంగరి. శంకర్, ,కర్నే .నాగరాజు,, జై సింగ్, జంపా, ముదసాని సురేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



టేకుమట్ల మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామంలో పోశమ్మతల్లి ప్రధమ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తికి ఆలయ పూజారులు అభిషేఖం, ప్రత్యే పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఎపీటీసీల ఫోరం అధ్యక్షులు సంగి రవి, స్థానిక ఎంపీటీసీ బిక్కినేని అనిత సంపత్ రావు, మాజీ సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్రావు, సంపత్ రావు , మాజీ ఎంపీటీసీ పోలుదాసరి రాజేశం, ఉత్సవ కమిటీ సభ్యులు రాజేశ్వర్రావు, రవిందర్, మల్లయ్య, శ్రావణ్, శ్రీనివాస్, చంద్రయ్య, సారయ్య, పోశం, రాజు, స్వామిరావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు



చిట్యాల, మార్చ్ 29 మేజర్ న్యూస్: పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా మండలంలో పోలీసు లు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని చల్లగరిగ శివారులో రెండవ ఎస్సై శాఖాన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనికిలు నిర్వహించారు. అనుమానం కలిగిన వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై శాఖాన్ మాట్లాడుతూ వాహన యజమానులు ధ్రువీకన పత్రాలు వెంట ఉండాలని, లేని యెడల కేసు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఈ దాడులలో సిబ్బంది నవీన్, అస్లాం జానీ సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన లేని మాటలు మాట్లాడడం సరికాదు

మలహార్ రావ్ మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై గురువారం రోజున ప్రెస్ మీట్ లో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున సంయుక్త ప్రకటనలో భాగంగా వారు మాట్లాడుతూ.. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రజల సేవ కోసం పార్టీ మారారు తప్ప స్వలాభం కోసం చేరలేదన్నారు. ఇందులో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, తాజుద్దీన్, పిఎసిఎస్ డైరెక్టర్లు రాజేశ్వరరావు, మాచర్ల సురేష్, శంకు రాము తదితరులు పాల్గొన్నారు.

# భోదాపురంలోచర్చి లోఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

వెంకటాపురం నూగూరు మార్చి 29 మేజర్ న్యూస్: సూర్య ములుగు జిల్లా వెంకటాపురం, మండలంలోని భోదాపురం, గ్రామపంచాయతీలో ,ఉన్నటువంటి ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాస్టర్ లూక ,మాట్లాడుతూ ఏసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి వివరించి వాటి యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు యేసుక్రీస్తు లోకాన్ని ఎందుకు వచ్చాడు ఏసుక్రీస్తు రావడం వలన మానవాళికి కలుగు ప్రయోజనం గురించి వివరించడం జరిగింది, అనంతరం సిలువలో పలికిన ఏడు మాటలు విశ్వాసులకు బోధించడంజరిగింది,,శత్రువుల కొరకు ప్రార్ధించే క్రీస్తు ప్రేమలోని గొప్పతనం గూర్చి మనం నేర్చుకోవలసిన వారమై యున్నాము.





ఈ ప్రేమ ఎటువంటి శత్రువులనైనా ,మిత్రులుగా మార్చేయగలదు. దోషులు ఉండవలసిన స్థానంలో వారికి బదులుగా ఏ తప్పు చేయని వ్యక్తి యేసు క్రీస్తు ఆ స్థానంలో శిక్ష పొందడం. ఇదే ఆ సిలువ గొప్పతనం.అని,యేసు క్రీస్తు షరతులు లేని ప్రేమను నేర్పించాడు. ఏడుమారులుమట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకైనా క్షమించాలి. ఎటువంటి పాపాత్ములనైనా, చివరికి, ఆయనను సిలువేసిన వారినైనా క్షమించగల ప్రేమా స్వరూపి. అసమానమైన ప్రేమ ఆ కలువరి ప్రేమ. అట్టి క్షమాపణ జీవితమే మనకు క్షమాపణ, విడుదల. మనంకూడా ఈ క్షమాపణ ప్రార్ధననేర్చు కోవాలి అని పాస్టర్ లూకా



అన్నారు. ఈ లోకంలో రెండు శుభవార్త కలిగిన వ్యక్తులు ఉన్నారని,ఈ రెండు స్వభావాలు కలిగిన ఇద్దరు యేసు సిలువకు ,ఇరువైపులా ఉన్నారు; వారు కూడా యేసుతో సిలువ వేయబడ్డారు. శ్రమ కలిగినప్పుడు ఒకడు దూషించాడు కాని మరొకడు తన జీవితంలో తాను పొందబోయే శ్రమ తనకు తగదని, చేసిన పాపాలకు తగిన శిక్ష పొందుతున్నానని ఒప్పుకున్నాడు. అంతేకాదు, యేసు క్రీస్తు ప్రభువని నమ్మి 'నీ రాజ్యంలో జ్ఞాపకము చేసుకోమని' వేడుకున్నాడు. ఏసుప్రభు వారిని క్షమించారని పాస్టర్ లూకా అన్నారు,ఈ కార్యక్రమంలో, కాంగాల ఇసాక్, మహేష్,విక్టోరియా, కూమారి,నిరోష, ఎలిజిబెత్ పిల్లలు పెద్దలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ ప్రజల కడుపులో తన్నావు

# ఇక ప్రజలు నిన్ను క్షమించరు : పల్లా రాజేశ్వర్ రెడ్డి

ధర్మసాగర్ మార్చ్ 29 (సూర్య న్యూస్) స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ప్రజల కడుపులో తన్నావు కడియం శ్రీహరి అని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదకారిగా మారిన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మునిగేల రాజు ఆధ్వర్యంలో ఆత్యవసర పత్రికా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ బిఆర్ఎస్ లో కడియం శ్రీహరి ఎంపీ, ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, పదవులను అనుభవించారని ,పార్టీలో అర్హులను కాదని కెసిఆర్ తన కూతురుకు ఎంపీ టికెట్ ఖరారు చేసినా, డబ్బులకు అమ్ముడుపోయి తన స్వార్థం కోసం, బిడ్డ కోసం, అధికారం కోసం అధికార పార్టీలో చేరడం విడ్డూరమని , ఈ విషయాన్ని మేము ఖండిస్తున్నామని స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని,కడియం ప్రజలకు మాయ మాటలు చెప్పి గెలిచి వారి నమ్మకాన్ని వమ్ము చేశారని ,జనగామ స్టేషన్ ఘన్పూర్ ప్రజలను నేను రెండు కండ్లలా చూసుకుంటానని, బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించాలని చూస్తే, ఉడుత ఊపులకు భయపడేది లేదని ఖబర్దార్ అని హెచ్చరించారు. కడియం శ్రీహరి అనే వ్యక్తి ఏ ఉద్యమంలో పాల్గొనలేదని టిఆర్ఎస్ పార్టీలో కి వచ్చిన తర్వాత కేసీఆర్ తనకు ఏ అన్యాయం చేయలేదని రాగానే ఎంపీ సీటు ఇచ్చి గెలిపించా రాణి అదేవిధంగా అతి ముఖ్యమైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలు ఆయన పరిపాలించారని ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించారని అదే విధంగా ఆయన కోరుకుంటే బిడ్డకు



కూడా ఎంపీ సీటు ఇచ్చారని ఎక్కడ అన్యాయం జరిగిందని కడియం శ్రీహరిని నిలదీశారు. ఈ కార్యక్రమంలో వేలేరు జడ్పిటిసి చాడ సరిత, జిల్లా కో ఆప్షన్ మెంబర్ జుబేదా లాల్ మహమ్మద్, ఎంపిటిసి శోభ సోమయ్య, మాజీ సర్పంచులు కర్ర సోమిరెడ్డి, కొలిపాక రమేష్ , జిల్లా నాయకులు బొడ్డు ప్రభుదాస్ చాడ కుమార్, గ్రామ మండల నాయకులు బొడ్డు అశోక్ రమణాకర్, మాచర్ల సుదర్శన్, బొక్క దయాకర్ యువ నాయకుడు బొడ్డు ప్రభు వేలేరు ధర్మసాగర్ చిలుపూరుకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా రవీందర్



టేకుమట్ల మార్చి 29 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పోసిని రవీందర్ ను ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన పోసిన రవీందర్ గత 24 సంవత్సరాలుగా అడ్వకేట్ గా పనిచేస్తూ జిల్లా స్థాయి కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల గర్మిళ్లపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన రవీందర్ మాట్లాడుతూ మారుమూల గర్మిళ్లపల్లి గ్రామం నుండి అంచలంచెలుగా ఎదుగుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని, ఈ నా ఎన్నికకు సహకరించినబార్ అసోసియేషన్ జిల్లా రాష్ట్ర నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు.

## ప్రముఖ కిరాణా వ్యాపారి

## దొడ్డ శ్రీనివాస్ అకాల మృతి



తొర్రూర్ మార్చ్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణానికి చెందిన పద్మ కిరాణం యజమాని దుర్గా శ్రీనివాస్ మృతి పట్ల కిరణ మర్చంట్స్ వెల్ఫేర్ ,కిరాణా వర్తక సంఘం ,మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశాయి.. మృతుడు దొడ్డ శ్రీనివాస్ గతంలో కిరాణా మర్చంట్ వెల్ఫేర్ అధ్యక్ష పదవి కిరాణా వర్తక సంఘం అధ్యక్ష పదవి చేపట్టారు. ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురికాగా గున్న మార్పిడి శస్త్రచికిత్స చేయించుకోవడం జరిగింది. గత పది రోజుల క్రితం అస్వస్థత గురి కావడంతో జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో అడ్మిట్ కాగా శుక్రవారం ఉదయం మృతి చెందారు. గడ్డ శ్రీనివాస్ కిరాణం షాప్ కుంటూ రైస్ మిల్లు తీసుకొని నడుపుకుంటూ పేద ప్రజలకు ఆర్థిక సహాయాన్ని అందజేశే వారు. సేవా కార్యక్రమాలలో ముందుండి గోశాల గోల గాన కార్యక్రమాల చేపడుతూ ధన ప్రతి పుట్టినరోజు వేడుకలు పండుగ సందర్భంగా కృష్ణ మందిరం ఆలయంలో ఆడపడుచులకు చీరల పంపిణీ చేయడమే కాకుండా అన్నదాన కార్యక్రమాల చేపట్టేవారు. వేసవికాలం వచ్చిందంటే ప్రారంభం నుండి అయిపోయే వరకు పట్టణ ప్రజలకు కాకుండా పట్టణానికి వచ్చిన మారుమూల గ్రామాల ప్రజలకు కాగినీటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఆటోల ద్వారా పట్టణమంతా తిరుగుతూ మంచినీటిని బాటసారులకు అందించేటట్లు సహాయ సహకారాలు చేసేవారు. సేవా దృక్పథం కల వ్యాపారిగా దొడ్డ శ్రీనివాస్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంటారని వారి కుటుంబానికి మేలు జరగాలని కిరానా మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రజలు కోరుకుంటున్నారు.



## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

గూడూరులో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గూడూరు మార్చి 29 మేజర్ న్యూస్ (సూర్య): మత సమావేశానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మస్జీదు లో సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ లుపాల్గొన్నారు ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్ధనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని దేశంలో కాంగ్రెస్ పార్టీ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదంతో దేశ ప్రజలందరినీ ఏకం చేస్తూ ఔనత్యాన్ని చాటుకుంటుంటే మరోపక్క బీజేపీ మత రాజకీయాలు చేస్తూ మతాలకు కులాలకు చిచ్చు పెడుతూ విద్వేషాలకు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మైనార్టీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

